నిత్యా షోడశికారూపా = 1.పదహారు రకాలైన (నిత్యా) శక్తుల యొక్క రూపాన్ని ధరించినది. ఈ పదహారు రూపాలు చంద్రుని యొక్క పదహారు కళలకు (phases of the moon) మరియు సృష్టిలోని పదహారు ముఖ్యమైన శక్తులకు ప్రతీకలు. 2. షోడశీ మంత్ర స్వరూపురాలు

392. శ్రీకంఠార్ధశరీరిణీ

శ్రీకంఠ = శంకరుని, అర్ధ = సగభాగము, శరీరిణీ = శరీరముగ కలది

393. ప్రభావతీ

ప్రభావతీ = అణిమ మొదలైన ఎనిమిది సిద్ధులు (శక్తులు) మరియు ఇతర దేవతలు తన చుట్టూ, తన పరివారంగా (ఆవరణ) కలిగి ఉన్నది"

394. ప్రభారూపా

ప్రభారూపా = తన చుట్టూ ఉన్న (ఆవరణ) దేవతలే తన రూపంగా (స్వరూపంగా) కలది

395. ప్రసిద్ధా

ప్రసిద్ధా = అందరిచేతను నేను నేను అని తెలియబడుచున్న ప్రసిద్ధి కలది

396. పరమేశ్వరీ

పరమేశ్వరీ = శ్రేష్ఠరాలగు ప్రభు స్వరూపురాలు (రాణి)

397.మూలప్రకృతిః

మూలప్రకృతిః = పరమాత్మ స్వరూపురాలు

398. అవ్యక్తా

అవ్యక్తా = 1. అవ్యక్తా అంటే ప్రకటం కానిది లేదా కంటికి కనిపించనిది అని సాధారణ అర్థం 2. సాంఖ్య దర్శనం ప్రకారం, ఈ సృష్టికి మూల కారణం రెండు – పురుషుడు (చేతనం - చలనం లేని చైతన్యం) మరియు ప్రకృతి (జడం - చలనం కలిగించే శక్తి).

- ప్రకృతిని దాని ప్రారంభ దశలో (సృష్టి జరగడానికి ముందు) గుణాల (సత్వం, రజస్సు, తమస్సు) యొక్క సమతౌల్య స్థితిలో ఉన్నప్పుడు అవ్యక్తం అని అంటారు.
- సృష్టి మొదలయ్యాక, ఈ ప్రకృతియే మహత్తు (బుద్ధి), అహంకారం, పంచభూతాలు మొదలైన వ్యక్త రూపాలుగా మారుతుంది.
- దైవాన్ని అవ్యక్తా అని కీర్తించడం అంటే, ఆమెయే ఈ సృష్టికి కనిపించని మూల కారణమైన ప్రకృతి శక్తి అని అర్థం.

399.వ్యక్తావ్యక్తస్వరూపిణీ

వ్యక్తావ్యక్తస్వరూపిణీ =సాధారణంగా కనిపించే (వ్యక్త) మరియు కనిపించని (అవ్యక్త) రూపాలు రెండూ అయిన స్వరూపం కలది అని అర్థం. మహత్తత్త్వ అహంకార స్వరూపురాలు. అమ్మవారు (మహాదేవి) కేవలం అవ్యక్తమైన మూల ప్రకృతి (కనిపించని శక్తి) మాత్రమే కాదు, ఆ మూల ప్రకృతి నుండి ఉద్భవించే మొట్టమొదటి సృష్టి తత్త్వాలైన మహత్తు

(వ్యక్తమవడం ప్రారంభమైన రూపం) మరియు అహంకారం (నేను అనే భావన) కూడా తానే అయి ఉంటుంది. ఈ విధంగా, ఆమె అవ్యక్త స్థితి నుండి వ్యక్త స్థితి వరకు ఉన్న సమస్త సృష్టికి మూలమని చెప్పడానికి ఈ నామాన్ని ఉపయోగిస్తారు.

400. వ్యాపినీ

వ్యాపినీ = అంతట నిండియున్నది

401.వివిధాకారా

వివిధాకారా = అనేక విధములైన ఆకారములు కలది.

402.విద్యావిద్యాస్వరూపిణీ

విద్యావిద్యా స్వరూపిణీ = జ్ఞానం మరియు అజ్ఞానం రెండింటి స్వరూపం కలది అని అర్థం. సృష్టి, స్థితి, లయ (సృష్టించడం, పాలించడం, నాశనం చేయడం) అనే క్రీడలో అమ్మవారు ఈ రెండు విరుద్ధ శక్తుల (జ్ఞానం మరియు అజ్ఞానం) స్వరూపంగా ఉండి, జీవులకు బంధాన్ని, మోక్షాన్ని రెండింటినీ ప్రసాదిస్తుంది అని దీని భావం.

403. మహాకామేశనయన కుముదాహ్లార కౌముదీ

మహా = గొప్పవాడగు, కామేశ = కామేశ్వరుని, నయన = నేత్రములనెడు, కుముద = తెల్లకలువపూవులకు, ఆహ్లోద = ఆనందమును కలిగించుటయందు, కౌముదీ = వెన్నెలవంటిది

404. భక్తహార్దతమోభేద భానుమద్భాను సంతతిః

భక్త = భక్తుల, హార్ద = హృదయమందున్న, తమః = అజ్ఞానమనెడు చీకటిని, భేద = పోగొట్టుటయందు, భానుమద్భాను సంతతిః = సూర్యుని కిరణసముదాయము వంటిది. సూర్య కిరణాలు (భానుమద్భాను సంతతిః) చీకటిని ఎలా తొలగిస్తాయో, అలాగే అమ్మవారు (దేవి) కూడా తన దివ్యమైన జ్ఞానం అనే కాంతితో, భక్తుల మనస్సులోని అజ్ఞానం (తమస్సు) అనే చీకటిని పూర్తిగా తొలగిస్తుంది. అంటే, దేవి తన భక్తులకు జ్ఞానాన్ని ప్రసాదించే శక్తి అని దీని భావం. 🙏.

405. శివదూతీ

శివదూతీ = శంకరుడు దూతగా కలది

దేవీ మాహాత్మ్యం (దుర్గా సప్తశతి) లోని కథల ప్రకారం, శుంభ-నిశుంభులు అనే రాక్షసులతో యుద్ధం చేస్తున్నప్పుడు, దుర్గాదేవి తన శక్తిని ప్రదర్శిస్తూ, శివుడిని రాక్షసుల వద్దకు దూతగా పంపుతుంది.

- "మీరు యుద్ధం చేయకుండా, నా వద్దకు లొంగిపోండి" అని శివుడి ద్వారా సందేశం పంపుతుంది.
- ఆ ఘట్టంలో, శివుడిని దూతగా పంపిన శక్తి (దేవి) కాబట్టి, ఆమెను శివదూతీ అని పిలిచారు.

406. శివారాధ్యా

శివారాధ్యా = శంకరునిచే ఉపాసింపబడినది

407. శివమూర్తిః

శివమూర్తిః = శంకరుడే స్వరూపముగా కలది

408. శివంకరీ

శివంకరీ = తన భక్తులను బ్రహ్మరూపులనుగా చేయునది, తన భక్తులకు శుభములను కలిగించునది

409. శివప్రియా

శివప్రియా = శివుని భార్య

410. శివపరా

శివపరా = శివుని కంటె శ్రేష్ఠురాలు(ఈశ్వరుని బోధించునది)

411. శిష్టేష్టా

శిష్ట = శిష్టులు, ఇష్టా = ఇష్టులుగా కలది , సజ్జనులు (శిష్టులు) పూజించడానికి లేదా ఆరాధించడానికి ఇష్టపడే దేవత

🙏 **లేదా, వేదధర్మాలను మరియు సత్కర్మలను ఇష్టపడే దేవత**

412. శిష్టపూజితా

శిష్ట = సజ్జనులచే, పూజితా = పూజింపబడునది

413. అప్రమేయా

అప్రమేయా = ప్రత్యక్షాది ప్రమాణములచే తెలియదగినది కాదు.

ప్రమాణాలు అనగా జ్ఞానాన్ని పొందడానికి లేదా సత్యాన్ని నిర్ధారించడానికి ఉపయోగించే మార్గాలు.

1. ప్రత్యక్షము : ఇంద్రియాల ద్వారా నేరుగా తెలుసుకోవడం (కళ్ళతో చూడటం, చెవులతో వినడం).

2. అనుమానము : తార్కిక అంచనా ద్వారా తెలుసుకోవడం (పొగను చూసి నిప్పు ఉందని తెలుసుకోవడం).

414. స్వప్రకాశా

స్వప్రకాశ = తానే ప్రకాశముగా ఉన్నది

415. మనోవాచామగోచరా

మనః = మనస్సులకు, వాచామ్ = వాక్కులకు, అగోచరా = గోచరించునది కాదు

416. చిచ్ఛక్తిః

చిచ్ఛక్తిః = విశ్వం మొత్తాన్ని చైతన్యవంతం చేసే, అనంతమైన జ్ఞానం యొక్క శక్తి,, అజ్ఞానమును పోగొట్టు సామర్థ్యస్వరూపురాలు

417. చేతనారూపా.

చేతనారూపా = చైతన్య స్వరూపురాలు

418. జడశక్తి:

జడశక్తిః = జగద్రూపముగా పరిణమించిన శక్తి స్వరూపురాలు

419. జడాత్మికా

జడాత్మికా = దృశ్య స్వరూపురాలు(జగత్తే స్వరూపముగా కలది)

420. గాయత్రీ

గాయత్రీ = గాయత్రీ స్వరూపురాలు, బ్రహ్మదేవుని భార్య అయిన, మన బుద్ధిని మరియు జ్ఞానాన్ని ప్రకాశింపజేసే దేవత.

421. వ్యాహృతి:

వాహృతిః = ఉచ్చారణ స్వరూపురాలు

422. సంధ్యా

సంధ్యా = సూర్యునియందలి చైతన్యమునకును తనకును అభేదభావనచే సంధికాలమందు(పగలు, రాత్రుల సంధికాలంలో) ఉపాసన చేయబడు దేవతా స్వరూపురాలు.

423. ద్విజబృంద నిషేవితా

ద్విజ బృంద = మూడు వర్ణములవారి సముదాయముచే, నిషేవితా =ఉపాసించ దగినది
మూడు వర్ణాల (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య) ద్విజుల సముదాయంచేత నిరంతరంగా సేవించబడేది లేదా ఆరాధించబడేది

424.తత్త్వాసనా

తత్త్వాసనా = శివతత్వం నుండి పృథ్వీతత్వం వరకు మన వేదాంతంలో చెప్పబడే 36 తత్త్వములు (సమస్త సృష్టికి

నిర్మాణ కారణమైన 36 మూలాలు) ఆసనముగా కలది

425. తత్

తత్ = తత్ పదముచే చెప్పబడునది. సాధారణంగా దేనినైనా మాటలతో చెప్పలేనప్పుడు, 'అది' (That) అని ఎలా అంటామో, అలా లలితా దేవి కూడా వాక్కుకు అందని పరబ్రహ్మ స్వరూపం

426. త్వమ్

త్వమ్ = 'త్వమ్' (నువ్వు) అనే పదం ద్వారా చెప్పబడేది లేదా సూచించబడేది.

అంటే:

* ఆమెయే నీలో ఉన్న ఆత్మ స్వరూపం.

* నీవు నిత్యం అనుభవించే చైతన్యం.

* 'తత్' (బయట ఉండే బ్రహ్మం) మరియు 'త్వమ్' (లోపల ఉండే ఆత్మ) అనేవి వేరు కావు, రెండూ అమ్మవారి స్వరూపాలే అని ఈ నామం స్పష్టం చేస్తుంది.ఈ నామం "తత్ త్వమ్ అసి" (అది నీవే అయి ఉన్నావు) అనే మహావాక్యంలో చెప్పబడిన జీవాత్మ, పరమాత్మల ఐక్యత ని సూచిస్తుంది

427. అయీ

అయీ = పిలువ దగినది

428.పంచకోశాన్తరస్థితా

పంచకోశ = అన్నమయాది కోశములయిదింటికి, అంతర = లోపల, స్థితా ఉన్నది (అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ అయిదు కోశములు)

అన్నమయ కోశం - మనం తినే ఆహారంతో ఏర్పడిన స్థూల శరీరం.

* ప్రాణమయ కోశం - శ్వాస, జీవశక్తి.

* మనోమయ కోశం - మనస్సు, భావోద్వేగాలు.

* విజ్ఞానమయ కోశం - బుద్ధి, విచక్షణ.

* ఆనందమయ కోశం - ఆనందం, ప్రశాంతతను అనుభవించే సూక్ష్మ స్థితి.

429.నిస్సీమ మహిమా

నిస్సీమ = హద్దులేని, మహిమా = మహిమ కలది

430.నిత్యయౌవనా

నిత్యయౌవనా = ఎల్లప్పుడూ యౌవనము కలది

431.మదశాలినీ

మదశాలినీ = మద అంటే ఇక్కడ సాధారణంగా వచ్చే "గర్వం" లేదా "పొగరు" కాదు. ఇక్కడ 'మద' అంటే అత్యధిక ఆనందం, పారవశ్యం లేదా పరమానందం అని అర్థం. శాలినీ అంటే కలిగి ఉన్నది, ప్రకాశించేది లేదా ఒప్పుతున్నది అని అర్థం.

శ్రీ లలితా సహస్రనామ ప్రతిపద —(సౌభాగ్య భాస్కర వ్యాఖ్య ఆధారంగా ప్రతి నామానికి అర్థాలు) -19 వ భాగం 🕉️

(432 వ నామం నుండి 457 వ నామం వరకు) 18-10 -2025

432.మదఘూర్ణిత రక్తాక్షీ

మద = మత్తుచే, ఘూర్ణిత = బాహ్యవిషయములను తెలియనట్టివియు, రక్తా =ఎఱ్ఱనివియునగు, అక్షీ = కన్నులు కలది

433.మదపాటల గండభూః

మద = మద్యపానముచే, పాటల = తెలుపు, ఎఱుపు రంగుకల, గండభూః =చెక్కిళ్ళ ప్రదేశము కలది

434.చందనద్రవ దిగ్ధాంగీ

చందన = సానమీద తీసిన మంచి గంధరసముతో, దిగ్ధ = పూయబడిన, అంగీ=అవయవములు కలది

435.చాంపేయ కుసుమప్రియా

చాంపేయ కుసుమ = దేవదారు పుష్పములు (లేదా సంపెంగ), ప్రియా = ఇష్టముగాకలది

436.కుశలా

కుశలా = నేర్పు కలది

437.కోమలాకారా

కోమలాకారా = సుకుమారమగు స్వరూపము కలది

438.కురుకుల్లా

కురుకుల్లా = కురుకుల్ల అను దేవీ స్వరూపురాలు

1. విమర్శమయ వాపికయందు అధికారముకల కురుకుల్లా దేవీ స్వరూపురాలు(ఆలోచనలు, వివేచనలు అనే జ్ఞానపు కొలను పైన అధికారం ఉన్నది కురుకుల్ల దేవి.)

439. కులేశ్వరీ

కులేశ్వరీ = త్రిపుటికి ఆధారము కలది(చూచేవాడు, చూడబడేది మరియు చూచుట అనే మూడు అంశాలకు లేదా జ్ఞాత, జ్ఞేయం, జ్ఞానం అనే మూడు అంశాలకు ఈ దేవియే ప్రధాన ఆధారం)

440.కులకుండాలయా

కులకుండాలయా = కులకుండము నిద్రాస్థానముగా కలది(దేవి యొక్క శక్తి కుండలిని రూపంలో మెలికలు తిరిగిన పాములా మానవ శరీరంలో మూలాధార చక్రంలో నిద్రాణమై (=నిద్రిస్తూ) ఉంటుంది.)

441.కౌలమార్గ తత్పర సేవితా

కౌలమార్గ = కౌలమార్గమందు(శక్తి ఉపాసనకు సంబంధించిన ఒక ప్రత్యేక మార్గం/పద్ధతి), తత్పర = ఆసక్తిగలవారిచే, సేవితా = సేవింపబడునది

442.కుమార గణనాథాంబా

కుమార = కుమారస్వామికి, గణనాథ = విఘ్నేశ్వరునికి, అంబా = తల్లి

443. తుష్టిః

తుష్టిః = సంతోషస్వరూపురాలు

444. పుష్టిః

పుష్టిః = అందరియందున్న పుష్టి స్వరూపురాలు

445. మతిః

మతిః = జ్ఞాన స్వరూపురాలు

446. ధృతిః

ధృతిః = అందరియందున్న ధైర్య స్వరూపురాలు

447. శాన్తిః

శాన్తిః = శమ స్వరూపురాలు

448.స్వస్తిమతీ

స్వస్తిమతీ = శోభనమగు సత్త (ఉనికి) కలది (వినాశము లేకుండ ఉన్నది)

449.కాంతిః

కాంతిః = కాంతి స్వరూపురాలు (కోరదగినది)

450.నందినీ

నందినీ = ఆనందింపచేయునది

451 విఘ్ననాశినీ

విఘ్ననాశినీ = విఘ్నములను పోగొట్టునది, జ్ఞానమునకు కలుగు విఘ్నములను పోగొట్టునది

452. తేజోవతీ

తేజోవతీ = తేజస్సు కలది, సూర్యాది తేజస్సులకు ఆధారమగు తేజస్సు కలది

453. త్రినయనా

త్రినయనా = మూడు నేత్రములు కలది

454.లోలాక్షీ కామరూపిణీ

లోలాక్షీ కామరూపిణీ = స్త్రీలకు మన్మధునివంటి స్వరూపురాలు(స్త్రీలు కూడా కోరదగినంత సుందరరూపము కలది)

455. మాలినీ

మాలినీ = మాలలు కలది

456. హంసినీ

హంసినీ= అజపారూపమగు హంస కలది(శ్వాసక్రియతో సహజంగా జరిగే "హంస:సోహం" అనే నిరంతర మంత్ర జపం)

457. మాతా

మాతా = తల్లి

శ్రీ లలితా సహస్రనామ ప్రతిపద –(సౌభాగ్య భాస్కర వ్యాఖ్య ఆధారంగా ప్రతి నామానికి అర్థాలు) -20 వ భాగం 🕉️

(458 వ నామం నుండి 488 వ నామం వరకు) 19-10 -2025

458.మలయాచల వాసినీ

మలయాచల వాసినీ = మలయపర్వతమునందు నివసించునది

459.సుముఖీ

సుముఖీ = ప్రకాశించుచున్న ముఖము కలది

460. నలినీ

నలినీ = కమలరూపములైన కరచరణాదులు కలది

461.సుభ్రూః

సుభ్రూః = చక్కని కనుబొమలు కలది

462.శోభనా

శోభనా = సౌందర్యముచే ప్రకాశించునది. శోభ కలది (సౌందర్యముచే ప్రకాశించుటకు శోభ అనిపేరు)

463. సురనాయికా

సురనాయికా = దేవతలకు ప్రభువురాలు

464. కాలకంఠీ

కాలకంఠీ = కాలకంఠుని (నల్లని కంఠముగల శివుని) భార్య

465. కాంతిమతీ

కాంతిమతీ = కాంతి కలది

466. క్షోభిణీ

క్షోభిణీ = సృష్టిచేయుటకై భగవంతునియందు క్షోభను కలిగించునది.

క్షోభిణీ అంటే సృష్టి కార్యాన్ని మొదలుపెట్టడానికి (చేయడానికి) దేవుడిలో (భగవంతునియందు) కదలిక లేదా ప్రేరణ (క్షోభను) కలిగించే శక్తి.సృష్టిని ప్రారంభించేందుకు భగవంతుడిని ప్రేరేపించేది.

467.సూక్ష్మరూపిణీ

సూక్ష్మరూపిణీ = తెలియశక్యముకాని రూపము కలది

468.వజ్రేశ్వరీ

వజ్రేశ్వరీ = ఆరవ తిథి నిత్యా స్వరూపురాలు. వజ్రేశ్వరీ అంటే ఆరో రోజు తిథికి (ఆరవ తిథి) సంబంధించిన నిత్యా దేవి స్వరూపం (రూపం) ఈమె.

469. వామదేవీ

వామదేవీ = వామదేవుని భార్య. వామదేవుడు అనే పేరు గల శివుని భార్య (లేదా శక్తి)

470.వయోవస్థా వివర్జితా

వయోవస్థా వివర్జితా = బాలాద్యవస్థలు లేనిది. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం వంటి ఏ వయసు (అవస్థ) మార్పులూ లేనిది.

471.సిద్ధేశ్వరీ

సిద్ధేశ్వరీ = సిద్ధులకు ప్రభువురాలు. సిద్ధులు అని పిలవబడే గొప్ప యోగులకు లేదా అద్భుత శక్తులు (సిద్ధులు) కలవారికి నాయకురాలు (ప్రభువురాలు).

472.సిద్ధవిద్యా

సిద్ధవిద్యా = సిద్ధమైన విద్యా స్వరూపురాలు. సిద్ధం చేయబడిన లేదా పరిపూర్ణమైన జ్ఞానం (విద్య) రూపంలో (స్వరూపంలో) ఉండేది.

473. సిద్ధమాతా

సిద్ధమాతా = మంత్రసిద్ధి కలవారిని తల్లివలె రక్షించునది.

474.యశస్వినీ

యశస్వినీ = కీర్తి కలది

475.విశుద్ధిచక్ర నిలయా

విశుద్ధిచక్ర నిలయా = విశుద్ధి చక్రమందున్నది. శరీరంలో గొంతు భాగంలో ఉండే 'విశుద్ధి చక్రం' అనే పవిత్ర స్థానంలో నివసించేది (ఉండేది).

476.ఆరక్తవర్ణా

ఆరక్తవర్ణా = కొంచెము ఎఱుపు రంగు కలది

477. త్రిలోచనా

త్రిలోచనా = మూడు నేత్రములు కలది.

478.ఖట్వాంగాది ప్రహరణా

ఖట్వాంగాది ప్రహరణా = ఖట్వాంగము (మంచపు కోడు) మొదలగు ఆయుధములు కలది

479.వదనైకసమన్వితా

ఏక = ఒక్క వదన = ముఖముతో, సమన్వితా = కూడినది. ఒకే ఒక ముఖంతో (తల/మోముతో) కూడి ఉన్నది

480.పాయసాన్న ప్రియా

పాయసాన్న = పరమాన్నము, ప్రియా = ఇష్టముగా కలది

481. త్వక్

త్వక్ = చర్మధాతువునందు ఉండునది

482.పశులోక భయంకరీ

పశులోక = అద్వైత జ్ఞానములేని పశువులగు మనుష్యులకు, భయంకరీ = భయమును కలిగించునది

సరైన జ్ఞానం (అద్వైత జ్ఞానం) లేని, పశువుల వంటి మానవులకు (సంసార బంధాలలో ఉన్నవారికి) భయాన్ని లేదా భక్తితో కూడిన వణుకును కలిగించేది.

483.అమృతాది మహాశక్తి సంవృతా

అమృతాది = అమృతము మున్నగు, మహాశక్తి = గొప్ప శక్తులతో, సంవృతా = కూడినది

484. డాకినీశ్వరీ

డాకినీశ్వరీ = డాకినియను పేరుగల ప్రభువురాలు

485.అనాహతాబ్జ నిలయా

అనాహత = అనాహతమను పేరుగల, అబ్జ = హృదయమందలి పద్మము, నిలయా = నివాసముగా కలది. గుండె

(హృదయం) భాగంలో ఉండే 'అనాహత చక్రం' అనే పద్మంలో నివాసం ఉండేది.

486.శ్యామాభా

శ్యామాభా = శ్యామల వర్ణము కలది.16 వత్సరముల వయస్సుకల కన్యకకు శ్యామ అని పేరు. ఆమెతో సమానమైనది

487. వదనద్వయా

వదనద్వయా = రెండు ముఖములు కలది

488. దంష్ట్రోజ్జ్వలా

దంష్ట్రోజ్జ్వలా = దంతములతో ప్రకాశించునది

489.అక్షమాలాదిధరా

అక్షమాలాది = జపమాల మున్నగు వానిని, ధరా = ధరించినది

490.రుధిర సంస్థితా

రుధిర = రక్తధాతువునందు, సంస్థితా = ఉన్నది

491. కాళరాత్ర్యాది శక్త్యాఘవృతా

కాళరాత్ర్యాది = కాళరాత్రి మొదలగు, శక్త్యాఘ = శక్తుల సముదాయముచే,

వృతా = చుట్టుకొనబడినది

492.స్నిగ్ధౌదనప్రియా

.స్నిగ్ధౌదనప్రియా = నేతితో కలిపిన అన్నమందు ఇష్టము కలది

493.మహావీరేంద్రవరదా

మహా = గొప్పవారగు, వీరేంద్ర = స్తోత్రపాఠకులకు, వరదా = వరముల నిచ్చునది (అనేక విధములుగా స్తుతించువారికి వరముల నిచ్చునది)

494.రాకిన్యంబా స్వరూపిణీ

రాకిన్యంబా స్వరూపిణీ = విశుద్ధ చక్రాధిష్ఠాన దేవత అయిన రాకిణీదేవి స్వరూపముగా కలది

495.మణిపూరాబ్జనిలయా

మణిపూరాబ్జనిలయా = మణిపురమను పేరుగల నాభికమలము నివాసముగా కలది

496.వదనత్రయ సంయుతా

వదనత్రయ = మూడు ముఖములతో, సంయుతా = కూడినది

497.వజ్రాదికాయుధోపేతా

వజ్రాదిక = వజ్రము మొదలైన, ఆయుధ = ఆయుధములతో, ఉపేతా = కూడియున్నది

498.డామర్యాదిభరావృతా

డామర్యాదిభరావృతా = డామరి మున్నగు శక్తులచే అ వరింపబడినది(డామరి అనేది లలితా దేవి పరివారంలో ఉండే ముఖ్యమైన దేవతా శక్తి లేదా యోగిని.)

499. రక్తవర్ణా

రక్తవర్ణా = ఎఱ్ఱని రంగు కలది

500. మాంసనిష్ఠా

మాంసనిష్ఠా = మాంస ధాతువునందు ఉండునది

501గుడాన్నప్రీతమానసా

గుడాన్న = బెల్లముతో కలిపిన అన్నముచేత, ప్రీత = సంతోషించు,

మానసా = మనస్సు కలది

502.సమస్త భక్త సుఖదా

సమస్త భక్త = అందరు భక్తులకు, సుఖదా = సుఖము లిచ్చునది

503.లాకిన్యంబా స్వరూపిణీ

లాకిన్యంబా స్వరూపిణీ = మణిపూరక చక్రాధిష్ఠాన దేవత అయిన లాకిణీ దేవి స్వరూపము కలది

504.స్వాధిష్ఠానాంబుజ గతా

స్వాధిష్ఠానము = స్వాధిస్థానమను పేరుగల, అంబుజ = పద్మమందు, గతా = ఉన్నది

స్వాధిష్ఠానము - శరీరంలోని ఆరు ముఖ్యమైన చక్రాలలో (శక్తి కేంద్రాలలో) ఒకటి. ఇది బొడ్డుకు కొంచెం పైన, వెన్నెముక అడుగు భాగానికి దగ్గరగా ఉంటుంది.

505. చతుర్వక్త్ర మనోహరా

చతుర్వక్త్ర మనోహరా = నాలుగు ముఖములచే అందముగా ఉన్నది

506.శూలాద్యాయుధసంపన్నా

శూలాది = త్రిశూలము మొదలగు, ఆయుధ = ఆయుధములతో,

సంపన్నా = కూడినది

507. పీతవర్ణా

పీతవర్ణా = పచ్చని రంగు కలది

508. అతిగర్వితా

అతిగర్వితా = మిక్కిలి గర్వము కలది (అమ్మవారు అందరికంటే శ్రేష్ఠురాలు కాబట్టి, ఆ శ్రేష్ఠత్వమనే గర్వంతో ప్రకాశిస్తుంది). ఈ నామం ఆమెలోని నిజమైన అహంకారాన్ని (నేనే సమస్తానికి మూలం అనే జ్ఞానాన్ని) తెలియజేస్తుంది. ఈ జ్ఞానం లౌకిక, వ్యర్థమైన గర్వాలను (అహంకారాలను) నాశనం చేస్తుంది

509.మేదోనిష్ఠా

మేదోనిష్ఠా = మేదస్సు అను ధాతువునందు ఉండునది(మేదస్సు (కొవ్వు) అనే శరీర ధాతువులో శక్తి స్వరూపిణిగా ఉంటూ, ఆ ధాతువు యొక్క కార్యకలాపాలను, పోషణను నియంత్రిస్తుంది అని దీని అర్థం.

510.మధుప్రీతా

మధుప్రీతా = మద్యముచే (తేనెచే) సంతోషించునది. శక్తి ఆరాధనలో, మధువు అనేది పరమానందానికి, పారవశ్యానికి ప్రతీక. అంటే, లలితా దేవి అనంతమైన ఆనందంలో నిమగ్నమై ఉంటుంది లేదా భక్తుల నిష్కల్మషమైన ఆనందానికి సంతోషిస్తుంది అని అంతరార్థం.

511.బన్ధిన్యాది సమన్వితా

బన్ధిన్యాది సమన్వితా = బంధిని మొదలగు యోగినులతో కూడినది

512.దధ్యాన్నాసక్త హృదయా

దధ్యాన్నాసక్త హృదయా = పెరుగుతో కలిపిన అన్నమందు ఆసక్తి కలది

513.కాకినీరూపధారిణీ

కాకినీ = కాకినీ దేవియొక్క, రూప = రూపమును, ధారిణీ = ధరించినది. ఈ నామం అనాహత చక్రాన్ని (గుండె వద్ద ఉండే శక్తి కేంద్రం) అధిష్ఠించే కాకిణీ దేవి రూపంలో ఉంటుంది అని చెబుతుంది. అంటే, ఆ శక్తి రూపం కూడా లలితా దేవి అంశమే

514.మూలాధారాంబుజారూఢా

మూలాధార = మూలాధారమందున్న, అంబుజ = పద్మమును, ఆరూఢా = అధిష్ఠించినది. వెన్నెముక అడుగు భాగాన (పెరినియం వద్ద) ఉండే మొదటి శక్తి కేంద్రం మూలాధారం . సమస్త శక్తికి, చైతన్యానికి ఇదే పునాది.

515.పంచవక్త్రా

పంచవక్త్రా = అయిదు ముఖములు కలది

516.అస్థి సంస్థితా

అస్థి సంస్థితా = ఎముకలయందు ఉన్నది

517.అంకుశాది ప్రహరణా

అంకుశాది ప్రహరణా = అంకుశము మొదలయిన ఆయుధములు కలది

518.వరదాది నిషేవితా

వరదాది నిషేవితా = వరద మొదలయిన శక్తులచే సేవింపబడునది

519.ముద్గౌదనాసక్త చిత్తా

ముద్గౌదనాసక్త చిత్తా = పులగమునందు ఆసక్తిగల మనసు కలది(ముద్గౌదనం అంటే పెసరపప్పు, బియ్యం కలిపి వండిన వంటకం (పులగం లేదా పొంగలి వంటిది).

520.సాకిన్యంబా స్వరూపిణీ

సాకిన్యంబా స్వరూపిణీ = సాకినీదేవి స్వరూపము కలది. మూలాధార చక్రాన్ని అధిష్ఠించే సాకిణీ దేవి రూపంలో ఉంటుంది అని తెలియజేస్తుంది. అంటే, లలితా దేవియే సాకిణీ దేవిగా కొలవబడుతున్నది అని అర్థం.

521.ఆజ్ఞాచక్రాబ్జ నిలయా

ఆజ్ఞా చక్ర = ఆజ్ఞా చక్రమనెడు, అబ్జ = పద్మము, నిలయా = నివాసముగా కలది. శ్రీ లలితా దేవి ఆజ్ఞా చక్రంలో (కనుబొమ్మల మధ్య ఉండే శక్తి కేంద్రం) కొలువై ఉంటుంది లేదా నివసిస్తుంది.

522. శుక్లవర్ణా

శుక్లవర్ణా = తెల్లని రంగు కలది

523.షడాననా

షడాననా = ఆరు ముఖములు కలది

524.మజ్ఞాసంస్థా

మజ్ఞాసంస్థా = మజ్జయందున్నది

1. మజ్జధాతువునందు అంతట అభిమాన దేవతగా నున్నది. అమ్మవారు శరీరంలోని ఎముకల మూలుగ (మజ్జ) లోపల శక్తి రూపంలో ఉంటుంది, ఆ ధాతువు యొక్క విధులను నిర్వహిస్తుంది.

525.హంసవతీ ముఖ్య శక్తి సమన్వితా

హంసవతీ ముఖ్య శక్తి సమన్వితా = హంసవతీ శక్తి మొదటగల క్షమావతీ శక్తితో

కూడినది. ఈమె హంసవతీ మరియు క్షమావతీ వంటి ముఖ్యమైన దేవతా శక్తులతో చుట్టుముట్టబడి లేదా పరివారంతో కూడి ఉంటుంది.

526.హరిద్రాన్నైకరసికా

527.

హరిద్రాన్నైక రసికా = పులిహోరయందు ముఖ్యముగా ప్రీతి కలది

527. హాకినీ రూపధారిణీ

హాకినీ రూపధారిణీ = హాకినీదేవి స్వరూపమును ధరించినది

ఈ నామం శ్రీ లలితాదేవి ఆజ్ఞా చక్రాన్ని (కనుబొమ్మల మధ్య ఉండే శక్తి కేంద్రం) అధిష్ఠించే హాకినీ దేవి రూపంలో ఉంటుంది అని తెలియజేస్తుంది. అంటే, ఆ శక్తి రూపం కూడా లలితా దేవి అంశమే.

528.సహస్రదళ పద్మస్థా

సహస్రదళ పద్మస్థా = వెయ్యి రేకులుగల బ్రహ్మరంధ్రమందలి సహస్రార పద్మమందు ఉన్నది. శ్రీ లలితా దేవి శిరస్సు పైభాగంలో (బ్రహ్మరంధ్రం వద్ద) ఉండే, వెయ్యి రేకులు గల సహస్రార చక్రమనే పద్మంలో స్థిరంగా కొలువై ఉంటుంది. ఇది పరమ శివునితో కలిసి అమ్మవారు ఉండే అత్యున్నత శక్తి స్థానం.

529. సర్వవర్ణోపశోభితా

సర్వవర్ణోపశోభితా = అన్ని రంగులతో ప్రకాశించుచున్నది

530. సర్వాయుధ ధరా

సర్వాయుధ ధరా = అన్ని ఆయుధములను ధరించునది

531. శుక్లసంస్థితా

శుక్లసంస్థితా = శుక్ల ధాతువునందు ఉన్నది.(వీర్య ధాతువునందున్నది)

532. సర్వతోముఖీ

సర్వతోముఖీ = అన్నివైపులకు ముఖములు కలది

533.సర్వౌదన ప్రీతచిత్తా

సర్వౌదన = అన్నివిధములగు అన్నములచేతను, ప్రీత = సంతోషించు,చిత్తా = మనస్సు కలది

534.యాకిన్యంబా స్వరూపిణీ

యాకిన్యంబా = యాకినీదేవియొక్క, స్వరూపిణీ = స్వరూపము కలది(యాకినీదేవి = హిందూ తంత్ర సంప్రదాయంలో, షట్చక్రాలలో (ఆరు చక్రాలలో) ఒకటైన విశుద్ధి చక్రం (కంఠంలో ఉండే చక్రం) యొక్క దేవత లేదా అధిష్ఠాన శక్తి.

535. స్వాహా

స్వాహా = స్వాహా స్వరూపురాలు(యజ్ఞాలు, హోమాలు చేసేటప్పుడు వేసే ఆహుతులను (నైవేద్యాలను) దేవతలకు చేర్చే శక్తిగా స్వాహా దేవిని భావిస్తారు. స్వాహా' అంటే "మంచిగా పలకబడినది" లేదా "మంచి సమర్పణ" అనే అర్థాలు ఉన్నాయి.

536.స్వధా

స్వధా = స్వధా స్వరూపురాలు(స్వధా అనేది పితృదేవతలకు అర్పించే ఆహుతులను వారికి చేర్చే శక్తి యొక్క దేవతా స్వరూపం

537. అమతిః

అమతిః = అవిద్యా స్వరూపురాలు(మాయా స్వరూపం లేదా జ్ఞానం యొక్క పరిమితిని సూచించే శక్తి)

538. మేధా

మేధా = ధారణాశక్తిగల బుద్ధి స్వరూపురాలు

539. శ్రుతిః

శ్రుతిః = వేదస్వరూపురాలు

540. స్మృతిః

స్మృతిః = స్మృతుల స్వరూపురాలు

541. అనుత్తమా

అనుత్తమా = అన్నిటికంటే ఉత్తమమైనది.

542. పుణ్యకీర్తిః

పుణ్యకీర్తిః = పుణ్యమును కలిగించు కీర్తి కలది

543.పుణ్యలభ్యా

పుణ్యలభ్యా = పూర్వపుణ్యములచే పొందదగినది

544.పుణ్యశ్రవణ కీర్తనా

పుణ్యశ్రవణ కీర్తనా = పుణ్యస్వరూపమైన చరిత్ర శ్రవణము, కీర్తనము కలది

545. పులోమజార్చితా

పులోమజార్చితా = శచీదేవిచే పూజింపబడినది

546. బంధమోచనీ

బంధమోచనీ = అజ్ఞానబంధమును విడిపించునది

547. బంధురాలకా

బంధురాలకా = ఎత్తుపల్లములుగానున్న జుట్టు కలది

548. విమర్శ రూపిణీ

విమర్శ రూపిణీ = పరమాత్మయొక్క స్వతస్సిద్ధమైన స్ఫురణ స్వరూపురాలు(విమర్శ రూపిణీ అంటే పరమ చైతన్యం తనను తాను తెలుసుకునే మరియు వ్యక్తపరిచే శక్తి లేదా పరమాత్మ యొక్క అంతర్గత కదలిక మరియు సృజనాత్మకతకు స్వరూపం)

549. విద్యా

విద్యా = జ్ఞాన స్వరూపురాలు

550. వియదాది జగత్ప్రసూః

వియదాది జగత్ప్రసూః = ఆకాశము మొదలుకొనియున్న జగత్తంతను కలిగించునది

551.సర్వవ్యాధి ప్రశమనీ

సర్వ = అన్ని, వ్యాధి = రోగములను, ప్రశమనీ = పోగొట్టునది

552. సర్వమృత్యునివారిణీ

సర్వ = అన్ని, మృత్యు = మృత్యువులను, నివారిణీ = పోగొట్టునది

553. అగ్రగణ్యా

అగ్రగణ్యా = ముందుగ లెక్కింపదగినది

554 అచింత్యరూపా

అచింత్యరూపా = ఊహింపశక్యముకాని రూపము కలది

555. కలికల్మషనాశినీ

కలికల్మషనాశినీ = కలియుగమందలి దోషములను పోగొట్టునది

556. కాత్యాయనీ

కాత్యాయనీ = కతుడను మహర్షి కూతురు

557. కాలహంత్రీ

కాలహంత్రీ = మృత్యువును నశింపచేయునది

558.కమలాక్ష నిషేవితా

కమలాక్ష = విష్ణువుచే, నిషేవితా = ఉపాసింపబడినది

559.తాంబూలపూరిత ముఖీ

తాంబూలపూరిత ముఖీ= తాంబూలముతో నిండిన ముఖము కలది

560.

దాడిమీ కుసుమ ప్రభా

దాడిమీ కుసుమ = దానిమ్మపువ్వువలె ఎఱ్ఱనైన, ప్రభా = కాంతి కలది

561.మృగాక్షి

మృగాక్షి = లేడికన్నులవంటి కన్నులు కలది

562

మోహినీ = లోకములనన్నిటిని మోహింప చేయునది

563. ముఖ్యా

ముఖ్యా = సృష్టిలో అన్నిటికంటె మొదట పుట్టినది

564. మృడానీ

మృడానీ = మృడుని (శంకరుడు) భార్య

565.మిత్రరూపిణీ.

మిత్రరూపిణీ = సూర్యుల రూపమువంటి రూపము కలది

566.నిత్యతృప్తా

నిత్యతృప్తా = ఎల్లప్పుడు తృప్తి కలది

567. భక్తనిధిః

భక్తనిధిః = తన భక్తులకు గని వంటిది.

568.నియంత్రీ

నియంత్రీ = అన్ని జగములను నియమించునది

569.నిఖిలేశ్వరీ

నిఖిలేశ్వరీ = సమస్త ప్రపంచమునకు ప్రభువురాలు

570.మైత్ర్యాది వాసనా లభ్యా

మైత్ర్యాది వాసనా లభ్యా = మైత్రి మొదలగు వాసనలచే పొందదగినది.

571.మహాప్రళయసాక్షిణీ

మహాప్రళయసాక్షిణీ = మహాప్రళయమందు సాక్షీభూతురాలై యుండునది

572. పరాశక్తిః

పరాశక్తిః = ఉత్కృష్టమగు శక్తి స్వరూపురాలు

573. పరానిష్ఠా

పరానిష్ఠా = ఉత్కృష్టమగు జ్ఞాన స్వరూపురాలు

574. ప్రజ్ఞానఘన రూపిణీ

ప్రజ్ఞానఘన రూపిణీ = నిత్య జ్ఞానముచే లోపల బయట దట్టమగు రూపము కలది

575. మాధ్వీపానాలసా

మాధ్వీపానాలసా = ద్రాక్షాసవమును త్రాగుటచే పారవశ్యముతో నున్నది.

సాధకుడు యోగస్థితిలో కుండలినిని జాగృతం చేసి, గ్రంథిత్రయాన్ని(బ్రహ్మ, విష్ణు, రుద్ర గ్రంథులు) ఛేదించి, సహస్రారం చేర్చినప్పుడు, అక్కడినుండి సుధాదారలు వర్షిస్తాయి.ఈ సుధాదారల వల్ల యోగి 72వేల నాడీమండలము తడిసి, అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందుతాడు.ఈ ఆనందం వర్ణనాతీతం, అనుభవైక వేద్యం, ఇదే బ్రహ్మానందము.ఈ రకంగా బాహ్యేంద్రియ జ్ఞానము, ద్వైత భావము నశించి, బ్రహ్మానందంతో నిండినది కాబట్టే పరాశక్తిని మాధ్వీపానాలసా అని పిలుస్తారు.

576. మత్తా

మత్తా = మదించినది

ఆమె బ్రహ్మానందాన్ని పొందటము అనే మధుపానముచే మదించినది

మాధ్వీపానాలసా" (575) నామానికి కొనసాగింపుగా ఈ నామం ఉంది. మునుపటి నామం ద్రాక్షాసవం తాగడం వల్ల కలిగిన పారవశ్యాన్ని సూచించగా, ఈ నామం ఆ పారవశ్యం వల్ల కలిగిన నిర్గుణ స్థితి లేదా బ్రహ్మానందంలో నిశ్చల స్థితిని "మత్తా"గా వర్ణిస్తుంది. ఇది లలితాదేవి యొక్క తురీయ స్థితిని (సాక్షి, జాగ్రత్, స్వప్న, సుషుప్తి అవస్థలకు అతీతమైనది) సూచిస్తుంది.

577. మాతృకావర్ణరూపిణీ

మాతృకావర్ణరూపిణీ = మాతృకలు అంటే అకారాది క్ష కారాంతము ఉండే అక్షరాలు. క్షరము కానిది నాశనము లేనిది అక్షరము. ఆ అక్షరముల రూపం కలది.

578. మహాకైలాస నిలయా

మహా = గొప్పదగు, కైలాస = కైలాస పర్వతము, నిలయా = నివాసముగా కలది

579. మృణాల మృదు దోర్లతా

మృణాల = తామరతూడులోని దారమువలె, మృదు = మృదువైన, దోర్లతా =బాహువులు కలది

580. మహనీయా

మహనీయా = గొప్పది

581. దయామూర్తిః

దయామూర్తిః = దయయే స్వరూపముగా కలది

582. మహాసామ్రాజ్యశాలినీ

మహాసామ్రాజ్యశాలినీ = సకలలోకాధిపత్యముతో ఒప్పుచున్నది

583. ఆత్మవిద్యా

ఆత్మవిద్యా = ఆత్మజ్ఞాన స్వరూపురాలు

శ్రీవిద్య అనేది ఆత్మవిద్య. అదే బ్రహ్మవిద్య. అందులో షోడశి మహా మంత్రము మోక్ష కారకము. ఆ మంత్రాధిదేవత సాక్షాత్తూ పరబ్రహ్మ స్వరూపము.

584. మహావిద్యా

మహావిద్యా = గొప్ప జ్ఞానస్వరూపురాలు

585. శ్రీవిద్యా

శ్రీవిద్యా = పంచదశీ మంత్ర స్వరూపురాలు

586. కామసేవితా

కామసేవితా = మన్మధునిచే ఉపాసింపబడినది

587.శ్రీ షోడశాక్షరీ విద్యా

శ్రీ షోడశాక్షరీ విద్యా = పూజ్యమగు పదహారక్షరములుకల విద్యా స్వరూపురాలు

588. త్రికూటా

త్రికూటా = వాగ్భవాదులయిన మూడు కూటములు కలది (వాగ్భవకూటము, కామరాజ కూటము, శక్తికూటము)

శిరస్సు -వాగ్భవకూటమి

కంఠము నుండి కటి వరకు -కామరాజకూటమి

కటి నుండి క్రింది భాగము -శక్తి కూటమి

ఈ మూడింటినీ త్రికూటములు అంటారు. ఇదే పరమేశ్వరి స్వరూపం. మంత్ర స్వరూపం.

589. కామకోటికా

కామకోటికా = పరమశివుడు కొంత శరీరమందు కలది (అర్ధ నారీశ్వరీ)

590.కటాక్ష కింకరీభూత కమలాకోటి సేవితా

కటాక్ష = క్రీగంటి చూపులకు, కింకరీ భూత = సేవకురాండ్రుగానయిన, కమలాకోటి = కోట్లకొలది లక్ష్మీదేవులచే, సేవితా = సేవింపబడుచున్నది

591. శిరఃస్థితా

శిరఃస్థితా = బ్రహ్మరంధ్రమందున్నది.

592. చంద్రనిభా

చంద్రనిభా = చంద్రునితో సమానమైనది

593. ఫాలస్థా

ఫాలస్థా = ఫాలమందు బిందురూపముగ నున్నది

594. ఇంద్రధనుః ప్రభా

ఇంద్రధనుఃప్రభా = ఇంద్రధనుస్సు కాంతి కలది (అనేక వర్ణములు కలది)

595. హృదయస్థా

హృదయస్థా = హృదయమందున్నది

596. రవిప్రఖ్యా

రవిప్రఖ్యా = సూర్యునితో సమానమైనది (సూర్య స్వరూపురాలు)

597. త్రికోణాంతర దీపికా

త్రికోణాంతర దీపికా = త్రికోణమధ్యమునందు దీపమువలె ఉన్నది

మూలాధార చక్రంలో స్థానం:

∗ శక్తికి ప్రధానమైన మూల స్థానం మూలాధార చక్రం ఈ చక్రంలో త్రికోణాకారం ఉంటుంది.

∗ ఆ త్రికోణం మధ్యలో అగ్నిమండలం ఉంటుంది. ఆ అగ్నిమండలంలో ప్రకాశించే దీపశిఖ లేదా జ్యోతి రూపంలో పరమేశ్వరి ఉంటుంది.

∗ ఈ దీపశిఖనే కుండలిని శక్తిగా పరిగణిస్తారు, ఇది జాగృతం కావడానికి సిద్ధంగా ఉంటుంది.

598. దాక్షాయణీ

దాక్షాయణీ = దక్షుని కుమార్తె

599. దైత్యహంత్రీ

దైత్యహంత్రీ = భండుడు మున్నగు రాక్షసులను సంహరించినది

600. దక్షయజ్ఞ వినాశినీ

దక్షయజ్ఞ వినాశినీ = దక్షప్రజాపతి యజ్ఞమును నశింపచేసినది

601. దరాందోలిత దీర్ఘాక్షీ

దర = కొంచెము, ఆందోలిత = చంచలమగు, దీర్ఘాక్షీ = పెద్ద కన్నులు కలది

602.దరహాసోజ్జ్వలన్ముఖీ

దరహాస = చిఱునవ్వుతో, ఉజ్జ్వలత్ = ప్రకాశించు, ముఖీ = ముఖము కలది

603.గురుమూర్తిః

గురుమూర్తిః = గురువే శరీరముగా కలది

604. గుణనిధిః

గుణనిధిః = గుణములకు గనియైనది

605. గోమాతా

గోమాతా = ఆవులకు తల్లియగు సురభి స్వరూపురాలు

606. గుహజన్మభూః

గుహజన్మభూః = గుహునకు తల్లి

607. దేవేశీ

దేవేశీ = దేవతలకు ప్రభువురాలు

608.దండనీతిస్థా

దండనీతిస్థా = అర్థశాస్త్రమందు ఆజ్ఞారూపమున ఉన్నది

609.దహరాకాశరూపిణీ

దహరాకాశరూపిణీ = హృదయమందున్న అల్ప ఆకాశ స్వరూపురాలు

వేదాల ప్రకారం, ఈ శరీరాన్ని బ్రహ్మపురము (బ్రహ్మ నివసించే పట్టణం) అంటారు. ఈ శరీరంలో పుండరీకము (తామర పువ్వు వంటిది) లేదా హృత్పద్మము (హృదయ పద్మం) ఉంది. దాని మధ్యలో ఉన్న ఆకాశమే దహరాకాశము

610.ప్రతిపన్ముఖ్యరాకాంతతిథి మండలపూజితా

ప్రతిపన్ముఖ్యరాకాంత = పాడ్యమి మొదలు పున్నమివరకు గల, తిథిమండల పదునైదు తిథులందును, పూజితా = పూజింపబడుచున్నది.

611.కలాత్మికా

కలాత్మికా = సకల కళా స్వరూపురాలు

612.కలానాథా

కలానాథా = అన్ని కళలకు ప్రభువురాలు

613.కావ్యాలాప వినోదినీ

కావ్యాలాప వినోదినీ = కావ్యములు చెప్పుటచే సంతోషించునది

614.సచామర రమావాణీ సవ్య దక్షిణ సేవితా

సచామర = వింజామరలను ధరించినవారగు, రమా వాణీ సవ్య దక్షిణ = లక్ష్మీదేవి ఎడమవైపునను, సరస్వతీదేవి కుడివైపునను ఉండి, సేవితా = వీచుచున్నారు.

615. ఆదిశక్తిః

ఆదిశక్తిః = అన్నిటికంటె మొదటనున్న శక్తి స్వరూపురాలు

616. అమేయా

అమేయా = కొలచుటకు శక్యము కానిది

617. ఆత్మా

ఆత్మా = ఆత్మ (జీవ) స్వరూపురాలు

618.పరమా

పరమా = శ్రేష్ఠమగు రూపము కలది

619.పావనాకృతిః

పావనాకృతిః = పవిత్రింపచేయు స్వరూపము కలది

620.అనేక కోటి బ్రహ్మాండజననీ

అనేక కోటి బ్రహ్మాండజననీ = అనేక కోట్లకొలది బ్రహ్మాండములను కలిగింపచేయునది

621.దివ్యవిగ్రహా

దివ్యవిగ్రహా = అందమగు స్వరూపము కలది

622.క్లీంకారీ

క్లీంకారీ = కామజీజ స్వరూపురాలు

'క్లీం' అనే బీజాక్షర స్వరూపిణి. 'క్లీం' అనేది కామరాజ బీజము అని పిలువబడుతుంది.

* కామరాజ బీజము: 'క్లీం' అనే బీజాక్షరం కేవలం భౌతికమైన కోరికలను తీర్చడమే కాక, అన్ని కోరికలలోకెల్లా గొప్పదైన మోక్షాన్ని కూడా ప్రసాదిస్తుందని అర్థం .

* శివకామేశ్వరుని బీజము: కామరాజ బీజము శివునితో (కామేశ్వరునితో) అనుబంధాన్ని సూచిస్తుంది. 'కామ' అనేది శివుని యొక్క బీజాక్షరంగా భావిస్తారు.

* సర్వసమ్మోహన విగ్రహం: దేవి పరమేశ్వరి, ఈ 'క్లీం' బీజ శక్తితో, సర్వజనులను ఆకర్షించి, వశీకరణం చేస్తుంది. అంటే, ఆమె శక్తి విశ్వమంతటా వ్యాపించి, అందరినీ తన వైపుకు మళ్ళిస్తుంది.

క్లీం - బీజాక్షర విశ్లేషణ (త్రి అక్షర స్వరూపం):

'క్లీం' అనే బీజం మూడు అక్షరాలతో కూడి ఉన్నట్లు భావిస్తారు:

1. క : పరమాత్మ

2. ల : జీవాత్మ (Individual soul) , భూతత్వాన్ని (earth element) మరియు భూమిపై ఉన్న వ్యక్తిగత జీవులను సూచిస్తుంది.

3. ఈం : లక్ష్మీ దేవి (జ్ఞాన సంపద). ఈ 'ఈం' జ్ఞాన సంపదను సూచిస్తుంది.

క్లీంకారీగా దేవి పాత్ర:

దేవి ఈ 'క్లీం' బీజాక్షర స్వరూపంలో నివసిస్తుంది కాబట్టి ఆమెను క్లీంకారీ అని పిలుస్తారు.

*** శివకామేశ్వరి: సృష్టి చేయాలని కామించినవాడు, సృష్టిని కామించినవాడు ఈశ్వరుడు (శివకామేశ్వరుడు). అతని భార్య/శక్తి కాబట్టి ఆ దేవి శివకామేశ్వరిగా, 'క్లీం' బీజ శక్తిని ధరించినదై క్లీంకారీ అనబడుతుంది.**

*** ఐకమత్యం: 'క్లీం' జీవాత్మ (ల) మరియు పరమాత్మ (క) జ్ఞాన సంపద (ఈం) మాధ్యమం ద్వారా ఐక్యం కావడాన్ని సూచిస్తుంది. క్లీంకారీ అయిన దేవి ఈ ఐకమత్యానికి మార్గాన్ని సుగమం చేస్తుంది.**

'క్లీంకారీ' నామము, లలితా దేవి సర్వసమ్మోహన శక్తిని, ఆమె పరమాత్మ-జీవాత్మల ఐక్యతకు (మోక్షానికి) మార్గాన్ని సుగమం చేసే బీజాక్షర స్వరూపాన్ని, మరియు శివకామేశ్వరుని శక్తిగా ఆమె పాత్రను స్పష్టంగా వివరిస్తుంది.

623. కేవలా

కేవలా = అద్వితీయురాలు

624. గుహ్యా

గుహ్యా = గుహయందున్నది

ఉపనిషత్తులలో పరమాత్మ లేదా బ్రహ్మము భక్తుల హృదయ గుహ లోనే నిక్షిప్తమై ఉంటుందని చెప్పబడింది. దేవి లలితా త్రిపుర సుందరి ఆ పరబ్రహ్మ స్వరూపం కాబట్టి, ఆమె ప్రతి జీవి యొక్క అంతరంగంలో, అంటే హృదయంలో, అత్యంత గోప్యంగా (రహస్యంగా) ఉంటుంది. ఈ అంతర్గత రహస్యాన్ని తెలుసుకోవడమే జ్ఞానం

625.

కైవల్య పదదాయినీ

కైవల్య పదదాయినీ = మోక్షపదము నిచ్చునది

626. త్రిపురా

త్రిపురా = మూడు పురములు కలది

627.త్రిజగద్వంద్యా

త్రిజగద్వంద్యా = మూడు లోకములచేతను నమస్కరింపదగినది

628. త్రిమూర్తిః

త్రిమూర్తిః = మూడు మూర్తులు కలది. సత్త్వాది గుణత్రయ స్వరూపురాలు

629.త్రిదశేశ్వరీ

త్రిదశేశ్వరీ = దేవతలకు ప్రభువురాలు

630. త్ర్యక్షరీ

త్ర్యక్షరీ = మూడక్షరముల సముదాయమే స్వరూపముగా కలది

వాగ్బీజము, కామరాజ బీజము, శక్తిబీజము. ఈ మూడింటి యొక్క సమూహము.

* వాగ్బీజము (ఐం -): ఇది సరస్వతీ స్వరూపాన్ని, జ్ఞానశక్తిని సూచిస్తుంది. ఇది మొదటి కూటము (వాగ్భవ కూటము) లోని ప్రధాన బీజం.

* కామరాజ బీజము (క్లీం -): ఇది లక్ష్మీ స్వరూపాన్ని, ఐశ్వర్యశక్తిని సూచిస్తుంది. ఇది రెండవ కూటము (మధ్య కూటము) లోని ప్రధాన బీజం.

* శక్తిబీజము (సౌః -): ఇది శక్తి స్వరూపాన్ని, క్రియాశక్తిని సూచిస్తుంది. ఇది మూడవ కూటము (శక్తి కూటము) లోని ప్రధాన బీజం.

631.దివ్యగంధాఢ్యా

దివ్యగంధాఢ్యా = దేవతా సంబంధముచే పరిపూర్ణురాలు

632.సిందూర తిలకాంచితా

సిందూర తిలకాంచితా = సిందూరపు బొట్టుతో ఒప్పుచున్నది. ఎఱ్ఱని చూర్ణముతో పెట్టిన బొట్టుతో కూడినది

633. ఉమా

ఉమా = తపస్సు చేయవద్దని తల్లిచే నిషేధింపబడినది

634.శైలేంద్ర తనయా

శైలేంద్ర తనయా = పర్వతరాజగు హిమవంతుని పుత్రిక

635. గౌరీ

గౌరీ = గౌర (తెలుపు) వర్ణము కలది

శివుడు కాళిని 'నల్లనిదానా' (కాళీ) అని పరిహసించినప్పుడు, ఆమె దానికి బాధపడి, తపస్సు చేసి గౌర వర్ణాన్ని (తెల్లని లేదా బంగారు వర్ణాన్ని) పొందింది. ఆ రూపమే గౌరీ. ఇది దేవి యొక్క తపఃశక్తిని, కోరిక మేరకు రూపాన్ని మార్చుకునే శక్తిని తెలియజేస్తుంది. ఈ రూపం శుభ్రతకు, స్వచ్ఛతకు సంకేతం.

636.గంధర్వ సేవితా

గంధర్వ సేవితా = గంధర్వులచే సేవింపబడినది

637. విశ్వగర్భా

విశ్వగర్భా = లోకములన్నియు తన గర్భమున కలది

638. స్వర్ణగర్భా

స్వర్ణగర్భా = సువర్ణము గర్భమందు కలది

639. అవరదా

అవరదా = రాక్షసులను ఖండించునది

640. వాగధీశ్వరీ

వాగధీశ్వరీ = వాక్కుల కన్నిటికి అధీశ్వరురాలు

641. ధ్యానగమ్యా

ధ్యానగమ్యా = ధ్యానముచే పొందదగినది

642. అపరిచ్ఛేద్యా

అపరిచ్ఛేద్యా = దేశ కాల వస్తువుల పరిమాణము లేనిది

643. జ్ఞానదా

జ్ఞానదా = జ్ఞానమిచ్చునది

644.జ్ఞాన విగ్రహా

జ్ఞాన విగ్రహా = జ్ఞానమే శరీరమైనది

645.సర్వ వేదాంత సంవేద్యా

సర్వ వేదాంత సంవేద్యా = ఉపనిషత్తు లన్నిటిచేతను చక్కగ తెలియదగినది

646.సత్యానంద స్వరూపిణీ

సత్యానంద స్వరూపిణీ = సత్యము, ఆనందము స్వరూపముగా కలది

647.లోపాముద్రార్చితా

లోపాముద్రార్చితా = లోపాముద్రచే ఉపాసింపబడినది

648.లీలా క్ల ప్త బ్రహ్మాండ మండలా

లీలా = అనాయాసముగ, క్లప్త = నిర్మించిన, బ్రహ్మాండ మండలా = బ్రహ్మాండములు కలది

649.అదృశ్యా

అదృశ్యా = ఇంద్రియ గోచరము కానిది

650. దృశ్య రహితా

దృశ్య రహితా = దృశ్యరూపము (జగత్తు)గ లేనిది

651. విజ్ఞాత్రీ

విజ్ఞాత్రీ = విశేషముగా తెలిసికొనునది

652వేద్యవర్జితా

వేద్యవర్జితా = తెలిసికొనదగిన వస్తువేదియు లేనిది

653. యోగినీ

యోగినీ = ఏకత్వభావన కలది

654.యోగదా

యోగదా = ఏకత్వ భావన కలిగించునది

655. యోగ్యా

యోగ్యా = ఏకత్వ భావనకు తగినది

656. యోగానందా

యోగానందా = యోగము చేతనైన ఆనందము కలది

657. యుగంధరా

యుగంధరా = సకలలోక భారమును మోయునది

658. ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ

ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ = ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులు మూడునుశరీరముగా కలది

ఈ నామం ఆ పరాశక్తి (దేవి) ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి మరియు క్రియాశక్తి అనే మూడు శక్తుల స్వరూపంగా ఉంటుందని తెలియజేస్తుంది. ఈ మూడు శక్తులను త్రిశక్తులు అని అంటారు.

ఇచ్ఛాశక్తి (Will-Power) - సంకల్పించే శక్తి.

* జ్ఞానశక్తి (Knowledge-Power) - తెలుసుకునే శక్తి.

* క్రియాశక్తి (Action-Power) - ఆచరించే లేదా కార్యాన్ని నిర్వహించే శక్తి.

* స్వరూపిణీ - ఆ రూపంలో ఉన్నది, ఆ శక్తియే తన నిజస్వరూపంగా కలది.

అంటే, ఆ పరమేశ్వరి ఈ మూడు శక్తులే తన శరీరంగా, తన రూపంగా కలది.

2. దేవి శరీరంలో త్రిశక్తుల స్థానం

ఈ మూడు శక్తులు దేవి శరీరంలోని వివిధ భాగాలలో ఉంటాయి:

* ఇచ్ఛాశక్తి: శిరస్సు (తల) - సంకల్పం పుట్టే స్థానం.

* జ్ఞానశక్తి: కంఠము నుంచి కటి వరకు (మెడ నుండి నడుము వరకు) - తెలుసుకోవడం, నిశ్చయం జరిగే స్థానం.

* క్రియాశక్తి: కటి నుంచి పాదాల వరకు (నడుము నుండి పాదాల వరకు) - చలనం, క్రియ, కార్యం జరిగే స్థానం.

ఈ విధంగా దేవి సమస్త శరీరం ఈ త్రిశక్తుల కలయికే.

3. సృష్టి క్రమంలో త్రిశక్తుల పాత్ర

ఈ నామం ముఖ్యంగా సృష్టి (జగత్తు) యొక్క ఆవిర్భావ క్రమాన్ని దేవి శక్తి ద్వారా వివరిస్తుంది:

1. ఇచ్ఛాశక్తి (సంకల్పం): బ్రహ్మ ఈ సృష్టిని గురించి ఆలోచించనప్పుడు, పరాశక్తి (దేవి) అతనియందు ఇచ్ఛాశక్తి రూపంలో ఉంటుంది. దీనితోనే స్పందన (కదలిక, సంకల్పం) ఏర్పడుతుంది. అంటే, సృష్టి చేయాలనే సంకల్పం (కోరిక) మొదలవుతుంది.

2. జ్ఞానశక్తి (తెలుసుకోవడం): ఇచ్ఛాశక్తి ఏర్పడిన తరువాత, ఆ పరాశక్తి జ్ఞానశక్తి రూపంలో మారుతుంది. ఈ శక్తి ద్వారా సృష్టికి సంబంధించిన సమస్త జ్ఞానం, ప్రణాళిక తెలుసుకోవడం జరుగుతుంది.

3. క్రియాశక్తి (కార్యం): చివరగా, జ్ఞానశక్తి తరువాత క్రియాశక్తి ఉద్భవించి, ఆ జ్ఞానం ప్రకారం సృష్టి కార్యం (నిర్మాణం) జరుగుతుంది.

కాబట్టి, సృష్టికి మూలమైన సంకల్పం, జ్ఞానం, కార్యం అనే మూడు అంశాలకు ఆ పరమేశ్వరియే ఆధారం. అందుకే ఆమె ఇచ్ఛా జ్ఞాన క్రియాశక్తుల రూపం.

ఈ మూడు శక్తులను అమ్మవారిలో దర్శించడం అంటే, ఆమెయే సృష్టి స్థితి లయ కార్యాలకు మూలమైన శక్తి అని గుర్తించడం. ఈ త్రిశక్తులే సరస్వతి (జ్ఞానం), లక్ష్మి (సంపద/ఇచ్ఛ), పార్వతి (క్రియ/శక్తి) అని కూడా వివిధ కోణాలలో చెప్పబడుతుంటాయి.

659. సర్వాధారా

సర్వాధారా = సర్వ జగత్తులకు ఆధారమయినది

660. సుప్రతిష్ఠా

సుప్రతిష్ఠా = జగత్తునకు చక్కని అధిష్ఠానమైనది

∗ సు - చక్కని, మంచి, అత్యంత.

∗ ప్రతిష్ఠా - అధిష్ఠానం, ఆధారము, స్థాపన, స్థిరత్వం.

అంటే, జగత్తునకు చక్కని, సుస్థిరమైన, పటిష్ఠమైన అధిష్ఠానమైనది అని అర్థం.

2. జగత్తుకు అధిష్ఠానం

∗ జగత్తునకు చక్కని అధిష్ఠానమైనది: దేవి ఈ సమస్త సృష్టికి (జగత్తుకు) మూల ఆధారం. ఆమె పైననే ఈ జగత్తు ఆధారపడి ఉంది.

∗ కాలాతీతమైన స్థిరత్వం: "ఎన్ని సంవత్సరాలు మారినా, యుగాలు మారినా, అవన్నీ పరమేశ్వరి రూపమే." - కాలం నిరంతరం మారుతున్నప్పటికీ, కల్పాలు, యుగాలు వచ్చి పోతున్నప్పటికీ, ఆమె యొక్క జగత్తును ధరించే ఆధారం (జగదాధారత్వము) మాత్రం సుస్థిరం. ఈ మార్పులన్నిటికీ ఆమెయే నిత్యమైన మూల ఆధారం.

3. ఆధ్యాత్మిక కోణం

∗ నిత్యత్వం: దేవి నిత్యమైనది, సత్యమైనది. ఆమె తాత్కాలికంగా మారిపోయే వస్తువు కాదు. అందుకే ఆమెచే ప్రతిష్ఠాపించబడిన జగత్తు కొంత కాలం తర్వాత లయమైనా, ఆమె యొక్క ప్రతిష్ఠ (స్థిరత్వం) మాత్రం శాశ్వతం.

∗ ఆధారం: సమస్త సృష్టిలోని చరాచర వస్తువులు, కాలాలు (యుగాలు, కల్పాలు) అన్నీ ఆమె శక్తి ద్వారానే నిలబడతాయి. ఆమెయే వీటన్నిటికీ అచలమైన (కదలికలేని) మూలం.

కాబట్టి, లలితా సహస్ర నామంలోని 'సుప్రతిష్ఠా' నామం దేవి యొక్క స్థిరత్వం (Stability), నిత్యత్వం (Eternity), మరియు సృష్టికి మూల ఆధారం (Fundamental Basis) అనే గుణాలను స్పష్టం చేస్తుంది.

661. సదసద్రూపధారిణీ

సదసద్రూపధారిణీ అంటే:

* **సత్ (Sat): సత్యము, ఉన్నది, శాశ్వతమైనది, బ్రహ్మము, కారణము (Cause).**

* **అసత్ (Asat): అసత్యము, లేనిదిగా భావించేది, మాయ, జగత్తు, కార్యము (Effect).**

* **రూపధారిణీ: రూపాన్ని ధరించినది.**

అంటే, సత్ మరియు అసత్ అనే రెండు రూపాలుగా ఉండి, ఈ రెంటినీ ధరించినది అని అర్థం. దీనినే "చిత్ జడాత్మకమగు రెండు రూపములు ధరించినది" అని కూడా అంటారు.

* **చిత్ (Chit): జ్ఞానం, చైతన్యం (సత్ అంశం).**

* **జడం (Jada): నిర్జీవమైనది, అచేతనమైనది (అసత్ అంశం).**

---

2. సత్-అసత్ యొక్క వివరణలు

A. బ్రహ్మము మరియు జగత్తు

* **సత్ అంటే - బ్రహ్మము: శాశ్వతమైనది, నిత్యమైనది. ఈ సృష్టికి మూలమైన పరబ్రహ్మ ఆవిడే.**

* **అసత్ అంటే - జగత్తు: మార్పుచెందేది, నశించిపోయేదిగా కనిపించేది. ఈ సృష్టి అంతా ఆవిడే.**

o ఫలితం: పరబ్రహ్మ (సత్), మరియు ఆ పరబ్రహ్మ నుండి వచ్చిన సృష్టి (అసత్) - ఈ రెండూ ఆ దేవి స్వరూపమే.

B. పారమార్థిక సత్యము మరియు తుచ్ఛము

* **సత్ అంటే - పారమార్థిక సత్యము: అత్యంత శ్రేష్ఠమైన సత్యం, కేవలం అనుభవించదగినది.**

* **అసత్ అంటే - తుచ్ఛము: అల్పమైనది, పనికిరానిదిగా (జ్ఞాన దృష్టిలో) కనిపించేది.**

o ఫలితం: ఈ రెండింటినీ (సత్యం మరియు దానికంటే తక్కువైనది) ప్రకాశింపజేసేది ఆ పరమేశ్వరి.

C. అవ్యక్తము (కారణం) మరియు వ్యక్తము (కార్యం)

* **అసత్ అంటే - నామరూపాలు గలది, కళ్ళకు కనిపించేది అయిన జగత్తు: ఇదే మాయ (మిథ్య). ఇది కార్యం. (అంటే అసత్ అనేది ఇక్కడ కేవలం 'నాశనమయ్యేది' అనే అర్థంలో ఉంది).**

* **సత్ అంటే - జగత్తును సృష్టించిన పరబ్రహ్మ, అవ్యక్తము: ఇదే పరమేశ్వరి. ఇది కారణం.**

o ఫలితం: ఈ రకంగా వ్యక్తావ్యక్తరూపాలు (కనిపించే రూపాలు, కనిపించని రూపాలు) ధరించినది పరమేశ్వరి.

---

662. అష్టమూర్తిః

అష్టమూర్తిః = ఎనిమిది స్వరూపములు కలది

ఎనిమిది స్వరూపాలుగా ఉన్నది. అనేక మూర్తి సముదాయాలు ఈ రకంగా ఉన్నాయి.

పంచభూతాలు, చంద్రుడు, సూర్యుడు, యజ్ఞదీక్ష గల సోమయాజి. వీరు అష్టమూర్తులు

663. అజాజైత్రీ

అజాజైత్రీ = అవిద్య (మాయ) ను జయించునది

664.లోకయాత్రావిధాయినీ

లోకయాత్రావిధాయినీ = లోకముల సంరక్షణాదులను చేయునది.

665. ఏకాకినీ

ఏకాకినీ = తనకంటె రెండవవారు లేనిది,1. అద్వితీయురాలు

666. భూమరూపా

భూమరూపా = బ్రహ్మ స్వరూపురాలు, బహు రూపములను పొందినది

667.నిర్ద్వైతా

